ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

పర్యాటకం – "కృష్ణా జిల్లా, మచిలీపట్నం, మంగినపూడి బీచ్ ఫ్రంట్ (20.25 ఎకరాలు) వద్ద ప్రకృతి దృశ్య పనులను (హార్డ్ స్కేప్ & సాఫ్ట్ స్కేప్) అభివృద్ధి" చేయడానికి కొత్త పర్యాటక మౌలిక సదుపాయ సౌకర్యాలను సమకూర్చేందుకు రూ.500.00 లక్షల (రూపాయలు ఐదువందల లక్షలు మాత్రమే) పరిపాలక మంజూరునివ్వడం – ఉత్తరువులు - జారీ చేయడమయింది.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (టి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.491 తేదీ :20-12-2018

చదవండి :-

మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడు, విజయవాడ.

ఇ-ఫైల్ నెం. ఏపిటిడిసి-21021(35)/1/2018-ఇ.ఎన్.జి-ఎస్ఇసి-ఏపిటిడిసి

ఉత్తరువు :

పై నిర్దేశాన్ని పురస్కరించుకొని, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, మంగినపూడి బీచ్ ఫ్రంట్ (20.25 ఎకరాలు) వద్ద ప్రకృతి దృశ్య పనులను (హార్డ్ స్కేప్ & సాఫ్ట్ స్కేప్) అభివృద్ధి" చేయడం కోసం కొత్త పర్యాటక మౌలిక సదుపాయ సౌకర్యాలను సమకూర్చేందుకు నిధులను కేటాయించాలని మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడు, విజయవాడ ప్రతిపాదనలు సమర్పించారు. పైన పేర్కొన్న సదరు పనుల కోసం 2018-19 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెటు ప్రధాన పనుల ఖాతా పద్దు 8443-00-108-00-01-003-000 క్రింద రూ.500.00 లక్షల (రూపాయలు ఐదు వందల లక్షలు మాత్రమే) మొత్తానికి పరిపాలక మంజూరునివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

2. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, ఈ క్రింది ప్రొవిజన్లతో ఖాతా పద్దు 5452-01-190-11-07-530-531 క్రింద కృష్ణా జిల్లా, మచిలీపట్నం, మంగినపూడి బీచ్ ఫ్రంట్ (20.25 ఎకరాలు) వద్ద ప్రకృతి దృశ్య పనులను (హార్డ్ స్కేప్ & సాఫ్ట్ స్కేప్) అభివృద్ధి" చేయడం కోసం కొత్త పర్యాటక మౌలిక సదుపాయ సౌకర్యాలను సమకూర్చేందుకు రూ.500.00 లక్షల (రూపాయలు ఐదు వందల లక్షలు మాత్రమే) మొత్తానికి ప్రభుత్వం ఇందుమూలంగా పరిపాలక మంజూరునిచ్చింది.

1. సాఫ్ట్ స్కేప్
2. హార్డ్ స్కేప్ (సివిల్ పనులు)

(త్రిప్పి చూడుము)

3. మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడు, విజయవాడ నియమ నిబంధనల ప్రకారం, ఈ విషయంలో అవసరమైన తదుపరి చర్య తీసుకుని మరియు పని పూర్తయిన తరువాత వినియోగ ధృవపత్రాలను సమర్పించవలయును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తరువుల మేరకు వారి పేరు మీదగ జారీచేయడమైనది**)**

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) మరియు
ప్రభుత్వ కార్యదర్శి (పర్యాటకం)(అదనపు బాధ్యతలు)

క్రింది వారికి :

మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడు, విజయవాడ.
కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేటు, కృష్ణా జిల్లా, మచిలీపట్నం.

క్రింది వారికి ప్రతులు :

పర్యాటక శాఖ మంత్రిగారి (టి, టిఎల్&సి) వ్యక్తిగత కార్యదర్శి.
ఆర్థిక (ఎఫ్ఎంయు.జిఏడి-II) శాఖ.
పే & అకౌంట్ల అధికారి, ఆంధ్రప్రదేశ్.
డైరెక్టరు, ట్రెజరీలు & అకౌంట్ల శాఖ, ఆంధ్రప్రదేశ్.
అకౌంటెంటు జనరల్ (ఎ&ఇ) ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు
ఎస్.ఎఫ్ / ఎస్.సి.

// ఉత్తరువుల మేరకు పంపడమయింది //

విభాగాధికారి